సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
# ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 293 పేజీలు: 6 శనివారం 8-3-2025 వెల: 5/రూ -



## 12న 'యువత పోరు' బాట

అదే రోజు ఉదయం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు

కేసులు నమోదవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయసహాయం

16 నాటికి పార్టీ మండల కమిటీల నియామకాలు పూర్తిచేయండి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో%-%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

2లో

# మహిళా సాధికారత కోసం కట్టుబడి ఉన్నాం

### అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు

### వారికి ప్రభుత్వపరంగా 45% ప్రోత్సాహకాలు: సీఎం



అమరావతి మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో పురుషులతో సమానంగా మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విజయవాడలో మహిళా పారిశ్రామికవేత్తల సంఘం.. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. అనకాపల్లిలో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటవుతున్న తొలి గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇప్పుడు మహిళలు కూడా అపారమైన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ సంపాదనలో పురుషులను మించిపోతున్నారని తెలిపారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం

2లో



## వారికి చాలా సమయం ఇచ్చాం

- హామీలు నెరవేరుస్తారని చూశాం.. ఏమీ చేయకపోగా అసత్య ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు.. ఎప్పుడు ఎన్నికలొచ్చినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడతారు
- ఏప్రిల్ 27న వరంగల్‌లో బహిరంగ సభ.. 10 లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు
- పార్టీ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై సమాలోచన

హైదరాబాద్,: 'కాంగ్రెస్ పార్టీకి చాలా సమయం ఇచ్చాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఓపికగా ఎదురుచూశాం. కానీ, కాంగ్రెస్ సర్కారు ఏమీ చేయకపోగా.. రైతులు, ప్రజలకు ఇబ్బంది కలిగించే అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీస్తోంది' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోపించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తానే స్వయంగా పాల్గొని ప్రభుత్వ తీరును

2లో



## ఏడుగురు రాష్ట్ర సీఎంలకు స్టాలిన్ లేఖ

చంద్రబాబు, రేవంత్ సహా 7 రాష్ట్రాల సీఎంలు,

29 పార్టీల అధినేతలకు స్టాలిన్ ఆహ్వానం

22న చెన్నైలో ఉమ్మడి కార్యాచరణ కమిటీ భేటీ

చెన్నై, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించేందుకు తమిళనాడు సీఎం స్టాలిన్ ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 29 పార్టీల అధినేతలకు ఆహ్వానం పంపారు. ఇటీవల నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానం మేరకు ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని భావించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22న చెన్నైలో సమావేశం తలపెట్టారు. దీనికి రావాలని కోరుతూ తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు, కేరళ సీఎం విజయన్, కర్ణాటక సీఎం సిద్దరామయ్య, పశ్చిమబెంగాల్ సీఎం మమత, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఒడిసా సీఎం మోహన్‌చంద్ర మాఝీలకు ఆహ్వాన లేఖలు పంపించారు. ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఏర్పాటుకు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆమోదం తెలపాలని, అదే సమయంలో ఆయా రాష్ట్రాలకు చెందిన రాజకీయపార్టీలు ఈ కమిటీలో తమ తరపున ప్రతినిధులను సభ్యులుగా నియమించేందుకు ప్రతిపాదనలు పంపాలని

2లో

### ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని

# మోదీ ప్రతీకారం

- ప్రాతినిధ్యం తగ్గించేందుకు పునర్విభజన ఆయుధం
- అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?
- 1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలి
- హిందీ జాతీయ భాష కాదు.. బలవంతంగా రుద్దొద్దు
- దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?
- గుజరాత్‌కు ప్రధాని బ్రాండ్ అంబాసిడర్ అయితే నేను
- తెలంగాణకు.. ఆయనది టెస్టు మ్యాచ్.. నాది టీ-20
- ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా
- ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
- ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు.

- మిగతా 2వ పేజీలో



## దమ్మ్ముంటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

బయట మీడియాతో ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు

పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణం

వైకాపా తీరుపై మండిపడ్డ జనసేన ఎమ్మెల్యేలు

2లో



## 49 వేల కోట్లతో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి

- ఎన్ఆర్ఈడీసీఏపీతో ఒప్పందం
- పునరుత్పాదక రంగంలో 10 లక్షల కోట్ల
- పెట్టుబడులే లక్ష్యం: మంత్రి లోకేశ

# ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని మోదీ ప్రతీకారం

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. "హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?" అని ప్రశ్నించారు.



**ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు 'నైస్'**

సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 – 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్" అని అన్నారు. గిఫ్ట సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దు కుంటుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి పలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. "దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా" అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు రైతులకు అందించామన్నారు. రుణ భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఉచితాలు పంచడంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, అది తన ఒక్కడి సమస్య కాదని చెప్పారు. మోదీ కూడా ఢిల్లీలో అనేక గ్యారెంటీలు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ఉచితాల కారణంగా నిజానికి మౌలిక సదుపాయాలపై రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాల్సిందిగా క్రీడా మంత్రి మాండవీయకు తాను వినతిపత్రం సమర్పించానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒలింపిక్స్ నిర్వహణకు హైదరాబాద్ అత్యుత్తమ నగరమని చెప్పారు. ఎన్నో అంతర్జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించామని, ఇక్కడ ఉన్నన్ని మౌలిక సదుపాయాలు ఎక్కడా లేవని చెప్పారు. ఒలింపిక్స్‌లో పాల్గొన్న సానియా మీర్జా, పీవీ సింధు, నిఖత్ జరీన్ హైదరాబాద్‌కు చెందిన వారేనని గుర్తు చేశారు. అలాంటి హైదరాబాద్‌ను కాదని మోదీ అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాలని చూస్తున్నారని ఆరోపించారు.

# మహిళా సాధికారత కోసం కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అందుకే మహిళల కోసం వర్క్ ఫ్రం హెూం (ఇంటి నుంచే పని) విధానాన్ని కూడా తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలు ఇంట్లో కూర్చునే మగవాళ్ల కంటే ఎక్కువ సంపాదించే పరిస్థితులను తీసుకువస్తామని తెలిపారు. భారతీయ మహిళలు ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలనే తమ ఆకాంక్షను నిజం చేసి చూపిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళా సాధికారతకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వపరంగా 45 శాతం ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అద్భుతమైన పారిశ్రామిక పాలసీలను అమలు చేస్తున్నామని వివరించారు. వ్యాపార ఆలోచనలతో ముందుకు వచ్చే వారి ఎవరికైనా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్స్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరిశ్రమలను నెలకొల్పేందుకు ముందుకొచ్చే మహిళా పారిశ్రామికవేత్తలు రిజిస్ట్రేషన్లు, అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా గంటల వ్యవధిలోనే ధ్రువపత్రాలు సెల్‌ఫోన్లకు వస్తాయని చెప్పారు. మొత్తం 1000 రకాల ప్రభుత్వ సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లోనే అందించబోతున్నట్లు చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం వంటింటికే పరిమితమైన మహిళలకు సాధికారత కల్పించడం కోసం తాను డ్వాక్రా సంఘా లు ప్రారంభించానని చంద్రబాబు గుర్తు చేశారు. వంట చేయడానికి తన తల్లి పడిన కష్టాలే 'దీపం' పథకం ప్రారంభించడానికి తనకు స్ఫూర్తి అని తెలిపారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి 'దీపం-2' పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాల్లో చేరిన సామాన్య మహిళలు కూడా నాయకత్వ లక్షణాలను పెంచుకుని ఆర్థిక స్వావలంబనతో అద్భుతాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా, మెప్మా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న 1.50 కోట్ల మహిళలతో అది పెద్ద ఆర్మీగా మహిళాశక్తి రూపుదిద్దుకుందని తెలిపారు. డ్వాక్రా మహిళలను ఎంఎసఎంఈల వైపునకు మళ్లించి.. వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. బ్యాంకు లింకేజీలతో స్వయం సహాయక సంఘాలకు రూ.14వేల కోట్ల మేర రుణాలు అందించేందుకు బ్యాంకులతో త్వరలోనే ఒప్పందాలు చేసుకుంటున్నామని చంద్రబాబు వెల్లడించారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు చెప్పా రు. ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి, ఈ మహిళా సదస్సు కన్వీనర్ జ్యోతి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి కిశోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12న 'యువత పోరు' బాట

అమరావతి: రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఆయా వర్గాల తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 12న అన్ని జిల్లా కేంద్రాల్లో తలపెట్టిన యువత పోరు ర్యాలీలను, జిల్లా కలెక్టర్లకు మెమోరాండం సమర్పించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ స్టేట్ కో%–%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అదే రోజున వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, రీజనల్ కో%–%ఆర్డినేటర్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, ముఖ్య నేతలతో శుక్రవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సజ్జల ఇంకా ఏమన్నారంటే.. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించి మోసగించిున వైనం, వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడం ఇలా విద్యార్థులు, యువతను నిలువునా మోసగించిన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆయా వర్గాల పక్షాన పోరుబాటకు సిద్ధమయ్యాం. ఇది అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడాల్సిన సమయం. యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. విద్యార్థులు, యువకులు, వారి తల్లిదండ్రులు భాగస్వాములయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలి. ' కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ.. రైతులకు అండగా నిలుస్తూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో చేపట్టిన కార్యక్రమం ఇప్పటికే విజయవంతమైంది. ఆ తర్వాత విద్యుత్ చార్జీలపై చేసిన కార్యక్రుమం కూడా అదే స్థాయిలో విజయవంతమైంది. జిల్లాల పార్టీ అధ్యక్షులు కీలకంగా అందరినీ సముున్వయం చేసుకుంటూ ఈమూడో కార్యక్రమాన్ని(యువత పోరు) విజయవంతం చేయాలి. ' యువత పోరుకు సంబంధించి వైఎస్సార్‌సీపీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిద్దాం. పార్టీ శ్రేణులు సైతం భారీగా ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల గొంతుకగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి.

## 49 వేల కోట్లతో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి

అమరావతి, :రాష్ట్రంలో రూ.49,000 కోట్ల పెట్టుబడితో పునరుత్పాదక విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు టాటా రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్ఈడీసీఏపీ)తో ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థకు భూములు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం సహకారం అందిస్తుంది. వెలగపూడి సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్ సమక్షంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈఓ, ఎండీ దీపేశ్ నందా, ఎన్ఆర్ఈడీసీఏపీ ఎండీ కమలాకరబాబు శుక్రవారం ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా టాటాతో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుద్పాదక శక్తి సామర్థ్యంతో ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నదే లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో క్లీన్ ఎనర్జీరంగంలో 7.5లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందని టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈవో దీపేశ్ నందా చెప్పారు. పునరుత్పాదక విద్యుత్తు రంగాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఏడు గిగావాట్ల వరకూ స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల రాష్ట్రం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఏఐ వినియోగం ద్వారా పౌర సేవలు, పాలనా సామర్థ్యాలను మెరుగుపరచుకుంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. పాలనలో సాంకేతికత వినియోగాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఉండవల్లి నివాసంలో మంత్రి సమక్షంలో సాంకేతిక సహకారంపై వాద్వానీ ఫౌండేషన్ తరఫున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్‌కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని లోకేశ్ అన్నారు.

# వారికి చాలా సమయం ఇచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ఎండగడతానని వెల్లడించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రక్షణ కవచమని 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ దపాలన ద్వారా మరోసారి రుజువైందని చెప్పారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ నేతలతో కేసీఆర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో కేటీఆర్, హరీశ్ సహా పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. వచ్చే నెలలో జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 25 ఏళ్ల వేడుకలు, వరంగల్‌లో భారీ బహిరంగ సభ, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంతో పాటు దేశంలో వర్తమాన రాజకీయ పరిస్థితులపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ఆశ పెట్టిన గ్యారెంటీలను నమ్మి గెలిపించిన ప్రజలు.. ఇప్పుడు ఆ పార్టీ నిజస్వరూపం తెలుసుకున్నారని కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎసకు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చూద్దామని, ఆ తర్వాత బీసీల పక్షాన పోరాడదామని పార్టీ నేతలతో అన్నారు. బీఆర్ఎసపార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో తెలంగాణ సమాజం గర్వపడేలా రజతోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వరంగల్‌లో ఏప్రిల్ 27న 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని పేర్కొన్నారు. బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని చెప్పారు. అందుకోసం త్వరలో కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కేసీఆర్ పేర్కొన్నారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీలో యువత, మహిళల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వమున్నా తెలంగాణకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాయని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయ పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతోందని, ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని కేసీఆర్ పేర్కొన్నారు.

**రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ..!**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ చర్చించినట్లు సమాచారం. ఎవరిని బరిలో దించాలన్న దానిపై జరిగిన చర్చలో ప్రధానంగా సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, దాసోజు శ్రవణ్ పేర్లు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఇందులో ఇద్దరిని పోటీలో నిలబెట్టే అవకాశం ఉంది. ఆ ఇద్దరు ఎవరనేది కేసీఆర్ త్వరలో ప్రకటిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఏడుగురు రాష్ట్ర సీఎంలకు స్టాలిన్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకమైందని, ఈ వ్యవహారాన్ని రాజకీయపరంగా, చట్టపరంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2021లో జరగాల్సిన జనగణన ఆలస్యం కావడంతో నియోజకవర్గాల పునర్విభజన.. 2031లో జరగనున్న జన గణన ప్రకారం జరుగుతుందని భావించామని, అయితే అంతకంటే ముందే పునర్విభజన చేపట్టనుండడంతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లడం ఖాయమని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, జనాభా పెరుగుదలను నియంత్రించిన రాష్ట్రాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. పునర్విభజనకు తాము వ్యతిరేకం కాదని, అయితే అప్రజాస్వామికంగా చేపడుతున్న పునర్విభజననే వ్యతిరేకిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. "జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించినందుకు మనకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చోకూడదు" అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. స్టాలిన్ లేఖ రాసినవారిలో మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ సీఎం జగన్, పుదుచ్చేరి సీఎం ఎన్. రంగస్వామి, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివకుమార్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కూడా ఉన్నారు. వీరితో పాటు కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిసా, పంజాబ్, తదితర రాష్ట్రాలకు చెందిన వివిధ పార్టీల నేతలకు కూడా స్టాలిన్ లేఖలు రాశారు.

**వచ్చే ఏడాది ఎన్నికలు**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కీలకమైన అంశాలపై సీఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. హిందీని బలవంతంగా రుద్దుతున్నారని పేర్కొంటూ ఇటీవల కాలంలో కేంద్రంపై నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా స్టాలిన్ పోరాటం ప్రారంభించారు. జనాభా నియంత్రణను పాటించిన రాష్ట్రాలకు ఈ పునర్విభజన ద్వారా నష్టం కలుగుతుందని, అదేసమయంలో జనాభా నియంత్రణను పట్టించుకోని బీజేపీ పాలిత ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అన్ని ప్రాంతీయ భాషలకూ కేంద్రం ప్రాధాన్యం

## దమ్ముంటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

అమరావతి:జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శు క్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.

సామాన్యుడి ఆయుధం
3
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 8-3-2025




# సంకల్ప ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కందుకూరు అస్త్రం ప్రతినిధి : పట్టణంలోని ఎస్ బి ఐ కార్యాలయంలో సంకల్ప ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ జి శ్రీనివాస్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉచిత మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు సహకరించిన సంకల్ప వైద్యశాల యాజమాన్యం కు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపుకు మంచి స్పందన రావడం జరిగిందని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి ఎంతో ఓపికగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలను ప్రజలకు వివరించటం ఒక సంకల్ప వైద్యశాలకే సాధ్యమ నెల సిబ్బంది ప్రజలను చూసిన విధానం బట్టి చెప్పవచ్చున్నారు. ఈ కార్యక్రమంలోఎస్ బి ఐ సిబ్బంది, సంకల్ప వైద్యశాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీజీబీ బ్యాంకులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సింగరాయకొండ బ్రాంచ్ ,హెడ్ ఆఫీస్ ఆదేశాలమేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ని బ్రాంచ్ లో జరిపించారు , ఆ సందర్భంగా మహిళా వ్యాపారనారి శక్తి రుణాలను ఖాతాదారులకు అందచేశారు , బ్యాంకు యొక్క ముఖ్య మహిళలుగా ,రామలక్ష్మా , రసూల్ బి ను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని సింగరాయకొండ బ్రాంచ్ సిబ్బంది మేనేజర్ స్ విక్రమ తేజ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కే నారాయణ,రామచంద్రయ్య విశ్రాంత మండల విద్య అధికారులు,వెలుగు సిబ్బంది హాజరయ్యారు.

# శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



కందుకూరు, అస్త్రం ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ ఆర్టీవో టీవీఎస్ లక్ష్మీ మున్సిపల్ కమిషనర్ కే అనూష ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు ఉన్నత ఉద్యోగాలు చేస్తూ విధి నిర్వహణతో పాటు, సమాజ సేవ , కుటుంబ బాధ్యతలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఇటువంటివారిని విద్యార్థినిలు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ తరఫున మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, జాయింట్ సెక్రెటరీ జయవరపు కనకమహాలక్ష్మి, సొసైటీ అడ్వైజర్ రవ్వా వెంకట సాయిలక్ష్మి, సొసైటీ సభ్యులు గుర్రం మనస్విని, జయవరపు కిషోర్, శ్రీ కోదండ రామాలయం మెంబర్ గుర్రం చిన్న అల్లూరయ్య గార్లు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం

# ప్రజలకు శాపం

## అధికారులు లేక వెలవెల పోతున్న సచివాలయం

## సర్వేల పేరుతో విధులకు డుమ్మా




కనిగిరి అస్త్రం ప్రతినిధి : నియోజకవర్గ పరిధిలోని సి ఎస్ పురం మండల పరిధిలో గల ఆర్కే పల్లి సచివాలయంలో శుక్రవారం అధికారుల తోపాటు సిబ్బంది సైతం లేక ఖాళీగా దర్శనమిస్తుంది. విధులు నిర్వర్తించే 3.00 సమయంలో ఒక్కరు కూడా కనిపించక కార్యాలయం నిర్మానుషంగా కనిపించింది. సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశానుసారం తమ విధులకు బయటకు వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ను లో రాసి ఉండాల్సి ఉంటుంది. అయితే ఈ సచివాలయంలో మాత్రం ఒక్క ఉద్యోగి మాత్రమే మూమెంట్ రిజిస్టర్ లో తాను సర్వే నిమిత్తం బయటకు వెళు తున్నట్లు రాసి ఉంచారు. మిగతా ఉద్యోగులు ఎక్కడికి వెళుతున్నారు ఏ విధులు నిర్వహిస్తున్నారు తెలిపి ఉండలేదు. సత్వరమే పరిష్కారం అయ్యేలా సచివాలయం ఏర్పాటు చేసిన సర్వేల పేరుతో ఒకరు కనిపించక మాయమై పోతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు ఇన్చార్జి అధికారులు విధుల్లో ఉండటంతో ఇటువంటి సమస్యలు చోటు చేసుకుంటున్నయని గ్రామస్తులు సైతం వాపోతున్నారు. కొంతమంది సచివాలయం సిబ్బంది వీధుల్లో కనపడకపోయినప్పుడు తాము ఫోన్ చేస్తే సమాధానం కూడా చెప్పటం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంత వాసుల సైతం అస్త్రం ప్రతినిధి దృష్టికి తీసుకొని వచ్చారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు సచివాలయాల పనితీరుపై దృష్టి సారించి వారు ఏ విధులలో ఉంటున్నారు సమగ్ర సమాచారం తెలిపే విధంగా రికార్డులు ఉండేలా సచివాలయ వ్యవస్థ పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



కందుకూరు అస్త్రం ప్రతినిధి: “ఈనాడు” ప్రతిభా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ చాటారు. నియోజక వర్గ స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీ చైతన్య హైస్కూలు, సి బ్యాచ్ 8వ తరగతి చదువుచున్న షేక్ నజీరా తబస్సుమ్, చిత్రలేఖనం లో మండల స్థాయిలో ద్వితీయ బహుమతి, సి బ్యాచ్ 9వ తరగతి చదువుచున్న జి శ్రీనిధి,చిత్రలేఖనం లో మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇజ్రాయిల్ ప్రతాప్



చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్ ప్రధానోపాధ్యాయులు తాతపూడి ఇజ్రాయిల్ ప్రతాప్ సహకారంతో సిఎస్పురం టెన్త్ క్లాస్ విద్యార్థులకు 85 మందికి పరీక్షా అట్టలు పెన్ను స్కేలు పెన్సిల్ రబ్బరు శుక్రవారం పాఠశాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు జి వేమ, నారాయణ ,బి చిన్న నారాయణ, జె పోతురాజు, బి శ్రీనివాసులు, ఎన్ గంగాధర్, జి నారాయణ, ఉపాధ్యాయురాలు ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి అస్త్రం ప్రతినిధి : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మహిళా వైద్య సిబ్బంది మరియు వర్కర్స్ కు వైద్య ఆరోగ్య శాఖ సౌజన్యంతో కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.స్థానిక ప్రాంగణంలో జరిగిన ఈ క్రీడా పోటీలను మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా నిలవాలని మహిళలు దేనిలోనూ వెనుకబడి లేరనే విషయాన్ని తెలియపరచాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం అంటే మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పడం అన్నారు. నిత్యం ఉద్యోగ, కుటుంబ జీవితంతో గడిపే మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య అన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్స్, త్రో బాల్, రన్నింగ్ గేమ్ నిర్వహించారు.మహిళా ఉద్యోగులు క్రీడా పోటీలు లో ఉత్సాహంగా పాల్గొన్నారు.గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విశిష్ట సేవలు అందిస్తున్న మహిళ వైద్యులైన డాక్టర్ సునీత, డాక్టర్ హేమ సుధా, డాక్టర్ యోషిత లను ఘనంగా పూలమాల,శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ హేమ సుధ, డాక్టర్ యోషిత,ఎరువారి పల్లి సర్పంచ్ వెంకటయ్య, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్,కరాటే మాస్టర్ రాజేష్,ఎ పి జి ఈ ఎ కనిగిరి యూనిట్ అధ్యక్షులు మంద్రు రమేష్ బాబు మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 8-3-2025




## అంబేద్కర్ నగర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సహం

**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి :** సంతనూతలపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం జరిగిన పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని అన్నారు మహిళల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఉంది అంటూ వారి సమస్యల కోసం పనిచేసే దాన్లో ఐద్వా ముందుంటుందని దేశవ్యాప్తంగా మహిళలపై జరిగిన అనేక ఘటన సందర్భంగా వారికి అండగా ఉండి న్యాయం జరిగేందుకు పోరాడుతున్నారని, మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారని,మహిళలు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో టి నారాయణమ్మ కే బుజ్జి వెంకటేశ్వరమ్మ పి మల్లేశ్వరి కే రోజమ్మ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పరికరాలు పంపిణీ

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇజ్రాయిల్ ప్రతాప్



చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి : చంద్రశేఖరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్ ప్రధానోపాధ్యాయులు తాతపూడి ఇజ్రాయిల్ ప్రతాప్ సహకారంతో సిఎస్పురం టెన్త్ క్లాస్ విద్యార్థులకు 85 మందికి పరీక్షా అట్టలు పెన్ను స్కేలు పెన్సిల్ రబ్బరు శుక్రవారం పాఠశాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు జి వేమ, నారాయణ ,బి చిన్న నారాయణ, జె పోతురాజు, బి శ్రీనివాసులు, ఎన్ గంగాధర్, జి నారాయణ, ఉపాధ్యాయురాలు ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.

## పన్నులు చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు

**చీమకుర్తి అస్త్రం ప్రతినిధి :** చీమకుర్తి పట్టణ ప్రజలు పన్నుల్లో చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పురపాలక సంఘ అధికారులు తెలిపారు. 2024- 25 వ ఆర్థిక సంవత్సరానికి గాను పురపాలక సంఘానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు , కుళాయి పన్నులు ఖాళీ స్థలం పన్నులు చెల్లించుటకు గాను శనివారం ఆదివారం చీమకుర్తి పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పురపాలక సంఘానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు ఖాళీ స్థలం పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.






## ఎంపీపీ పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్

**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి:** ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసు లు రెడ్డి ని సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న ఒంగోలు ఎంపీ మాగంట శ్రీనివాసరెడ్డి ని చెన్నైలో నిఎంపీ స్వగృహములో శుక్రవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెంట మాజీ ఎంపీపీ అప్పల కుమార్ స్వామి, టిడిపి నాయకులు పిఎస్ఆర్ తదితరులు పాల్గొని ఎంపీ మాగుంటని కలిసిన వారిలో ఉన్నారు.

## అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు



చంద్రశేఖరపురం అస్త్రం ప్రతినిధి: చంద్రశేఖరపురం మండల పరిధిలోని శీలంవారిపల్లి గ్రామం విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితుల వేదమంత్రాల మంత్రోచ్చరణతో మంగళ వాయిద్యాలతో ఉదయము విష్వక్సేనపూజ పుణ్యాహవచనం పంచగవ్యఆరాధనం పంచగవ్యప్రాశనం వాస్తు హొమం అకల్మాషహొమం అక్ష్యు న్మో క్ర్మీయన్మనం పంచగవ్యాదివాసం హారతి తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం విష్వక్సేనపూజ పుణ్య హవచనం అగ్ని ప్రతిష్టాపన కుంభా సాధనం కుంభారాధనం నిత్య హొమం నివేదన హారతి తీర్థ ప్రసాద వినియోగము కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై హొమం కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం వేద పండితులు భక్తులకు శ్రీమన్నారాయణ ప్రవచనాలను చదివి వినిపించారు ఈ సందర్భంగా హొమము పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులకు గ్రామస్తులకు అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.



## సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక సమావేశం



పొన్నలూరు అస్త్రం ప్రతినిధి: పొన్నలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ పి సుజాత అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శు లకు , వెల్ఫేర్ అసిస్టెంట్ లకు , వివోఏలుకు,మండల ప్రజాప్రతినిధులకు కుల వృత్తి సంఘ నాయకులతో ఆదరణ-3 కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అధారణ 3 పధకము లో భాగముగా బి.సి.కార్పొరేషన్ ద్వారా బీసీ,ఈబీసీ,కాపు సామాజిక వర్గాల వారికి కుల వృత్తులు చేసుకునేవారికి ఓబీఎంఎంఎస్ ద్వారా ఆధునిక పనిముట్లు ఇవ్వడం జరుగుతుంధని, వాటి నాణ్యత , కంపెనీల , ఏజన్సీ ల వివరముల సేకరించుట కొరకు కుల వృత్తి సంఘనాయకులతో సమావేశము ఏర్పటు చేయడము జరిగినదన్నారు. మండల పరిధి లో గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఆదరణ-3 పై క్షేత్ర స్థాయిలో అందరికీ తెలిసేలా మరియు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా 18 - 50 సంవత్సరాలు ఆశక్తి గల మహిళాల కు కుట్టు మిషన్ల ట్రైనింగ్ కి పెర్లు సేకరించాలని ఈ పథకం లో భాగముగారోజుకి 8 గంటలు చొప్పున 45 రోజులు /రోజుకి 6 గంటలు చొప్పున 60 రోజులు / రోజుకి 4 గంటలు చొప్పున 90 రోజులు శిక్షణ పూర్తి చేసి 75 % హాజరు నమోదు చేసిన వారికి ఉచితముగా రూ 25,000/- ఖరీదు చేసే కుట్టు మిషన్ ఉచితముగా ఇస్తారని తెలిపారు. గ్రామ స్థాయి లో మహిళలను ప్రోత్సహించి ఆర్థికంగా కుటుంబ అభివృద్ధికి దోహద పడే విధము గా చర్యలు తీసుకోవాలనీ ,దీనికి వివోఏ లు మహిళా గ్రూపులతో మాట్లాడి ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలన్నా రు. ఏ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి నాగేశ్వరరావు, మండల ప్రజా ప్రతినిధి మండవ.ప్రసాదు , గౌరవ కర్ణ.కోటిరెడ్డి ,గౌరవ పల్లపోతు.ప్రసాద్ ,గౌరవ నారాయణ రెడ్డి కుల వృత్తి సంఘాల నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
6
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 8-3-2025

# డంపింగ్ యార్డు గా ద్వారాకా నగరం

## ప్రజారోగ్యం పై చె(చి)త్త శుద్ధి లేని అధికారులు, పాలకులు

## పట్టణంలోని చెత్తనంతటినీ తరలిస్తున్న చోడవరం మేజర్ పంచాయితీ .

## పంచాయితీ తగలబెడుతున్న చెత్త, గార్బేజు తో మంట కలుస్తున్న ప్రజారోగ్యం,

## రాత్రి పగలు తేడా లేకుండా చెత్తను తగల బెడుతున్న పంచాయితి

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం మేజర్ పంచాయితి పట్టణంలోని చెత్త, గార్బేజు నంతటినీ తరలిస్తూ ద్వారాకా నగరం ను డంపింగ్ యార్డు గా మారుస్తున్నారని ప్రజా, మహిళా సంఘాలు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ డంపింగ్ చేస్తున్న చెత్త, గార్బేజు తో గుట్టలుగా పేరుకుపోయి బాలాజీ నగర్, ద్వారాకా నగరం వెళ్లేందుకు దారులన్నీ మూతపడ్డాయి. రాత్రి, పగలు తేడా లేకుండా పంచాయితి తగలు బెడుతున్న చెత్త, గార్బేజు పొగతో ప్రతిరోజూ కోనాం గెస్ట్ హౌస్ పరిసరాలు, ద్వారాకా నగరం, బాలాజీ నగర్, దుర్గా కోలనీ, పిల్లా వారి తోట ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఆరోగ్యాలు క్షీణిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన అధికారులు, పాలకులు ప్రజల ఆరోగ్యం మంట కలిసేలా చేస్తున్న చర్యలపై ప్రజా, మహిళ, ప్రజారోగ్య పరిరక్షణ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు దుయ్య పడుతున్నారు. ప్రజాఆరోగ్య పరిసరాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న చెత్త, గార్బేజ్ ల తరలింపు, తగలబెట్టడం వంటి చర్యలు పై పంచాయితీ, ఉన్నత అధికారులు తగిన చర్యలు గైకొని, పా(డి)డై పోతున్న ప్రజారోగ్యం పై తగిన శ్రద్ధ తీసుకొని, ప్రజారోగ్యం పరిసరాలు పరిరక్షించవలసిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.





# ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె వి రమణ అన్నారు. మండలంలోని పెదనందిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కోరుప్రోలు శ్రీను ఆధ్వర్యంలో ఆయన సహకారంతో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది, మండల కార్యదర్శి గంగవంశం సంతోష్, అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న - తెదేపా రాష్ట్ర కార్యదర్శి



మాడుగుల అస్త్రం ప్రతినిధి : జి.మాడుగుల: మండల కేంద్రంలో ఐసిడిఎస్ పీవో జి . సువర్ణ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఏపీ టీడీసీ డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు సమాజంలో మహిళలు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అన్ని రంగాల్లో కూడా మహిళలకు ప్రత్యేకమైన స్థానం కేటాయించిందని దీనిని వినియోగించుకొని ముందుకు రావాలని తెలిపారు. ఉద్యోగ లక్ష్య సాధన తో పాటు రాజకీయ రంగాల్లో కూడా మహిళలకు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే నేడు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన గుర్తింపు ఇచ్చిందని దీనిలో భాగంగా ఇటీవల కాలంలో ఆశ వర్కర్ల పనితీరును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ అనంతరం గ్రాడ్యుటీ తీసుకొచ్చినట్లు తెలిపారు. మండల అంగన్వాడి టీచర్స్ ప్రెసిడెంట్ జి మోదకొండమ్మ అంగన్వాడి టీచర్స్ యొక్క పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తుందని త్వరితగతిన సమస్యలు తీర్చడానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి కోట లక్ష్మణరావు, రాజు , సాగేని.ఈశ్వరరావు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




రోలుగుంట అస్త్రం ప్రతినిధి: నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు విద్య, ఉద్యోగాలు,వ్యాపారం, రాజకీయ రంగాల్లో మహిళలు తమ ప్రతిభతో ఏ లక్ష్యమైనా సాధించాలని అన్నారు.విద్యార్థినులు తమ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని హక్కులు పొందేలా ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా వెండింగ్ మిషన్,బర్నింగ్ మిషన్ అందజేస్తానని ఆమె ప్రకటించారు.స్వీయ రక్షణకు సంబంధించి అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.బయటి ప్రపంచ ప్రదేశాల్లో మహిళలు ఆత్మస్థైర్యంతో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థినులకు ఆటలు వ్యాసరచనలు,రంగవల్లుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

# సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

**ప్రభుత్వ ప్రత్యేక యాప్ సర్వేను వేగవంతం చేయాలి.**

**ఎంపీడీవో ప్రేమ్ సాగర్.**

డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి : ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అరుకు గ్రామ సచివాలయాలని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు నూతనంగా ప్రభుత్వం తెచ్చిన వర్క్ ఫ్రం హొమ్ ఈ యాప్ ద్వారా ఇంటింటికి సర్వేలు నిర్వహించి బీటెక్ చదువుకున్న నిరుద్యోగులను గుర్తించి వారి మక్కువను బట్టి వారి ఇంట్లోనే పనిచేసుకునేలాగా ప్రభుత్వాలు ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తుందని, ఈ సందర్భంగా అరకు సచివాలయ సిబ్బందికి డుంబ్రిగుడ ఎంపీడీవో ప్రత్యేక యాప్ పైఅవగాహన కల్పించారు.సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయో లేదా విషయంపై అరా తీశారు. సిబ్బందితో ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలపై కార్యాలయం పని వేళల్లో సుముఖత ఫీల్డ్ మూవ్మెంట్ రిజిస్టర్ తప్పనిసరి అని సూచించారు. నిర్లక్ష్యానికి శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అరుకు గ్రామ సచివాలయం ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది పనితీరుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇకపై క్లస్టర్ విధానంలోనే గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ ప్రధాన సర్వేలు చేయవలసి ఉంటుందని దీనికి సంబంధించి క్లస్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. అన్ని సర్వేలు సంబంధిత ఉద్యోగి మాత్రమే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరుకు గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# మోటార్ సైకిల్ దొంగలను పట్టుకున్న పోలీసులు

చోడవరం అస్త్రం ప్రతినిధి: చోడవరం పోలీసు స్టేషన్ పరిధిలో దొంగలించబడిన రెండు మోటార్ సైకిల్ ను నిందితుల నుండి రికవరీ చేసి, వారిలో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్టేషన్ పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే క్రైమ్ నెంబర్ 50/2025 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్. యాక్ట్ (ఎమ్.ఓ. ఆటో మొబైల్స్-%××%) మరియు 335/2024 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్. యాక్ట్ (ఎమ్.ఓ మోటార్ సైకిల్) రెండు కేసులలో దొంగిలించబడిన రెండు మోటార్ సైకిల్ లను ఇద్దరు వ్యక్తులు వద్ద రికవరీ చేసి, వారిలో ఒక ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించామన్నారు. వారిలో ఒకరు (మైనర్) జువైనైల్ ను జువైనైల్ హెూం కి పంపించినట్లు తెలియజేశారు.

# ఉమెన్ ఎంపవర్ కమిటీ ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో “మాతృ వందనం

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ కమిటీ జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృ వందనం కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత పైసత్యవతి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు సమానమని తన అస్తిత్వాన్ని పోగొట్టుకోకుండా ఉన్నత స్థానానికి ఎదగాలని తెలియజేశారు. మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మాతృ వందనం కళాశాలలో మొదటి స్థానం పొందిన విద్యార్థినుల తల్లిదండ్రులను ఉమెన్ ఎంపవరీ కమిటీ తరఫున కళాశాల ప్రిన్సిపాల్ వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. నిహారిక తల్లి శ్రీదేవి, హాని తల్లి రాజ్యలక్ష్మి, గాయత్రి తల్లి సీనమ్మ , యమునా తల్లి నాగమణి, ఉషా తల్లి సత్యవతి, లను సన్మానించారు. కార్యక్రమ అనంతరం చోడవరం మహిళా వెటరన్ అథ్లెట్ ముత్యం లక్ష్మీ ని మహిళా అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు ఆమెను ఘనంగా సన్మానించారు. లక్ష్మీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను అనేక బహుమతులు పొందినను నా కుటుంబం ప్రోత్సాహంతోనే అని, అలాగని ఆడపిల్లలు పట్టుదలని విశ్వాసాన్ని సడలించుకోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురుష అధ్యాపకులు మహిళా అధ్యాపకులను చిరు సన్మానంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ విముక్తి సంఘటన కార్యదర్శి లక్ష్మీ కుమారి, విద్యార్థినిలు ఉద్దేశించి తెలియజేశారు. కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ పాల్గొన్నారు.

# ఉమ్మడి కడప జిల్లా కేసులో పోసానికి బెయిల్

**రెండ్రోజుల పోలీస్ కస్టడీకి నరసరావు పేట కోర్టు అనుమతి**



నరసరావుపేట: నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు అయింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులరెడ్డి పల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులో మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను మొబైల్ కోర్టు కొట్టి వేసింది. మరోవైపు పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో పోసానిపై నమోదైన కేసులో మాత్రం ఆయనకు బెయిల్ మంజూరు చేయలేదు. అయితే పోసానికి రెండు రోజుల పాటు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తూ.. నరసరావుపేట కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శని, ఆదివారాలు పోసానిని పోలీసులు విచారించనున్నారు. అయితే పోసాని కోరితే.. న్యాయవాది సమక్షంలో ఆయన్ని విచారించాలంటూ పోలీసుకు కోర్టు సూచించింది. ఇంకోవైపు.. పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు ఇటీవల నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. పోసాని కస్టడీ కోరుతూ నరసరావుపేట పోలీసులు పిటిషన్ వేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పోసానిని కస్టడీకి అనుమతిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.